క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



కోహీర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్(జహీరాబాద్): జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఖానాపూర్, దిగ్వాల్, మనియార్‌పల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన చెక్కులను అందచేశారు. అనంతరం పీచేర్యాగడి సర్పంచ్ రవికిరణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, సర్పంచ్ వెంకట్‌రామ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సంపత్‌కుమార్, రాచన్న, రాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ గిరిజ షెట్కార్

నారాయణఖేడ్: ఖేడ్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో మన ఊరు.. మన డాక్టర్ పేరిట శుక్రవారం నిర్వహించిన ఉచిత పిల్లల వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. పిల్లల వైద్యనిపుణురాలు డాక్టర్ గిరిజ షెట్కార్ 120మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. టీపీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, యువజన నాయకులు సాగర్ షెట్కార్, కౌన్సిలర్లు వివేకానంద్, సద్దాం, కొండల్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మాఘ అమావాస్య పుణ్యస్నానాలు

నారాయణఖేడ్: మనూరు మండలం బోరంచలో శ్రీసంగమేశ్వరస్వామి ఆలయంలో శనివారం మాఘమాస అమావాస్య పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఉదయం 6గంటలకు మంజీరా నదిలో మాఘస్నానాలు, ఆలయంలో పాలాభిషేకం, మహాప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు.

కేలండర్ ఆవిష్కరణ

ఝరాసంగం(జహీరాబాద్): పారా మిలిటరీ రిటైర్డ్ అసోసియేషన్ కేలండర్‌ను శుక్రవారం కేతకి సంగమేశ్వర ఆలయంలో అర్చకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సంగం ఈశ్వర్, జనరల్ సెక్రెటరీ విజయరావు, ఆలయ అధికారి శివకుమార్, సభ్యులు దత్తు, వీరయ్య, సుధాకర్, శివ, సాయి కిరణ్, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎల్‌ఆర్ పాఠశాలలో క్రీడలు ప్రారంభం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ ఆర్‌ఎల్‌ఆర్ పాఠశాలలో శుక్రవారం చైర్మన్ డాక్టర్ లక్ష్మారెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యతో పాటు శారీరక ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, రాజేష్, నవీన్, మహేష్, అపర్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రహరీ పనులకు శంకుస్థాపన

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని లింగాయత్ సమాజం యొక్క శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మొహియొద్దీన్, రాములు, ఆర్.సుభాష్, శివప్ప, లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మారెడ్డికి సత్కారం

జహీరాబాద్: మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు డి.లక్ష్మారెడ్డిని శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యులు సత్కరించారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అశోక్, జిల్లా అధ్యక్షుడు తాజొద్దీన్, డివిజన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, కార్యదర్శి స్వామిదాస్ పాల్గొన్నారు.

విద్యా వలంటీర్లకు గౌరవ వేతనం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): పుట్టగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు విద్యా వలంటీర్లకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.10వేల చొప్పున శుక్రవారం అందించారు. వెంకటేశం, దుబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ డాక్టర్ శరత్



జోగిపేట(అందోల్): నెరడి గుంటలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శరత్

జోగిపేట(అందోల్): ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. శుక్రవారం ఆందోల్ మండలం నెరేడి గుంట గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగుని దేశంలో ఎక్కడా ఏర్పాటు చేయలేదని, మన రాష్ట్రంలోనే కంటి వెలుగు నిర్వహిస్తున్నామన్నారు. ఒకప్పుడు కంటికి డాక్టర్ దొరికే వారు కాదని అలాంటిది మీ ఊరికే మిషన్‌తో సహా డాక్టర్లే స్వయంగా పరిశీలించడానికి వచ్చారన్నారు. జిల్లాలో ప్రతిఒక్కరికీ కంటిపరీక్షను నిర్వహించేలా 69 టీంలతో కార్యక్రమాన్ని రూపొందించుకున్నామన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.బాలయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ, నేరడి గుంట సర్పంచ్ చందులత మల్లప్ప, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు లింగా గౌడ్, మండల ప్రత్యేక అధికారి గీత, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, శ్రీధర్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

వట్‌పల్లి(అందోల్): సంపూర్ణ అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. గొర్రెకల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ పేదల కళ్లల్లో వెలుగులు నింపాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షిషా, ఎంపీపీ పత్రి క్రిష్ణవేణి, వైస్ ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ అపర్ణ, వరం చైర్మెన్ వీరారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, సర్పంచ్ ఖయ్యుం తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాజర్షిషా, డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రిదేవి పరిశీలించారు. రుక్మాపూర్, న్యాల్‌కల్ శిబిరాల్లో వారు పూర్తి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షల కోసం వచ్చిన వారితో కూడా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ రాఘవారావు, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, వైద్యురాలు స్వేతప్రియ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం కంటి వెలుగు శిబిరంను మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ పరిశీలించారు. కంటి పరీక్షల తీరును తెలుసుకున్నారు. కంటి వెలుగు పథకాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాజేంద్రకుమార్ సూచించారు.

పుల్‌కల్(అందోల్): కంటి వెలుగుతో పేదలకు మేలు కలుగుతుందని జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ రెడ్డి తెలిపారు. మండలంలోని పుల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, ఎంపీటీసీ శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): 421 మందికి శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. 84 మందికి రీడింగ్ గ్లాసులు అందజేశారు. 66 మందికి కళ్లద్దాల తయారికి ఆర్డరు పెట్టారు. 24 మందికి శస్త్ర చికిత్సల నిమిత్తం గుర్తించారు. కంటి వెలుగు జిల్లా ప్రత్యేకాధికారి, జెడ్పీసీఈఓ ఎల్లయ్య మండలంలోని చింతల్‌ఘాట్ కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించారు. సర్పంచ్ శాంతమ్మ, డాక్టర్లు నవీన్‌కుమార్, డాక్టర్ స్రవంతి, ఇన్‌చార్జి ఎంపీఓ విజయకుమార్, ఈఓ లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం కళ్ల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడానికి, కంటివెలుగు సేవలను తెలియజేయడానికి కళా ప్రదర్శనలను నిర్వహిస్తోంది. ఖానాపూర్, గరుజువాడ గ్రామాలలో కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

మునిపల్లి(అందోల్): పొల్కంపల్లి గ్రామంలో కంటి వెలుగును పరిశీలించారు. అంతకు ముందు చిన్నచల్మెడ గ్రామంలోని దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, పొల్కంపల్లి సర్పంచ్ నాగమణి, కంకోల్ సర్పంచ్ విశ్వనాథం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్ : శాంతినగర్‌లోని కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శరత్ తనిఖీ చేశారు. కంటి చూపుతో బాధపడుతున్న ప్రతీ వ్యక్తి కంటి శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షిషా పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



పుల్‌కల్(అందోల్): కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీరెడ్డి



న్యాల్‌కల్(జహీరాబాద్): రుక్మాపూర్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ గాయత్రిదేవి

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

బీజేవైఎం రాష్ట్ర నాయకుడు రాజుగోపాల్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, విద్యార్థుల బలిదానాలతోనే రాష్ట్రం వచ్చిందనే విషయం గుర్తుంచుకోవాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాజుగోపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజుగోపాల్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ గౌడ్ మాట్లాడారు. గత మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని లేక పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దీపక్ గౌడ్, మహేశ్ యాదవ్, శివ, గణేష్, లడ్డు, సాయి, నరేష్‌చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు భాను ప్రకాష్ నారాయణఖేడ్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో పీఆర్టీ కన్వీనర్ రాజశేఖర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ షెట్కార్, అధికారప్రతినిధి సతీష్ కుమార్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రవికుమార్ ముదిరాజ్, కోకన్వీనర్ పట్నం మాణిక్, రజినీకాంత్, పత్తిరి రామకృష్ణ, సాయిరాం, ఖేడ్ టౌన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నవీన్, రమేష్, శివకుమార్ స్వామి, సాయిసాగర్, అశోక్, మురళి, ఆనంద్, శివకుమార్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చౌరస్తా వద్ద నినాదాలు చేస్తున్న బీజేవైఎం నాయకులు

జహీరాబాద్ టౌన్: పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం కన్వీనర్ నరేష్ పాటిల్ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుధీర్‌బండారి, విశ్వనాథ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'క్యాట్'లో చైతన్య విద్యార్థుల హవా

కొండాపూర్(సంగారెడ్డి): 2022–23వ సంవత్సరానికి గాను ఆల్ ఇండియా ఒలంపియాడ్ నిర్వహించిన క్యాట్ పరీక్షలో సంగారెడ్డిలోని శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. ఈ పరీక్షలో మొత్తం 84 మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరిలో 15 మంది విద్యార్థులు రూ.15వేల నగదును బహుమతిగా సాధించారు. 72 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. 84 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికేషన్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాండురంగం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అత్యుత్తమైన ఫలితాలను అందిస్తూ విద్యార్థులు జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారన్నారు. ఏజీఎం శివరామకృష్ణ, ఆర్‌ఐ పద్మజా, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ మురళికృష్ణ, డీన్ రఘుబాబు, ఇన్‌చార్జ్ జ్ఞానేశ్వర్‌తో పాల్గొన్నారు.

పీఎస్‌బీ ఎరువులనే వాడండి



అవగాహన కల్పిస్తున్న ఏడీఏ అరుణ

పుల్‌కల్(అందోల్): భూమిలో భాస్వరం అధిక మోతాదులో ఉన్నందున రైతులు పీఎస్‌బీ ఎరువులను వాడాలని ఏడీఏ అరుణ తెలిపారు. శుక్రవారం జోగిపేట ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మతో కలిసి మండలంలోని పలు వ్యవసాయక్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులకు సాగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ చైతన్య, కె సరిత పాల్గొన్నారు.

'ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి'

కొండాపూర్(సంగారెడ్డి): విద్యార్థుల నుంచి ఆలస్యంగా వచ్చినందుకు లేట్ ఫీ వసూళ్ళుచేసిన దేవి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్ డిమాండ్ చేశారు. డీఎంహెచ్‌ఓ శ్రీవాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తంగిలోని దేవినర్సింగ్ కళాశాల విద్యార్థులు సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి రెండు రోజులు ఆలస్యంగా కళాశాలకు వచ్చారు. దీంతో విద్యార్థుల నుంచి ప్రిన్సిపాల్ రూ.300 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో తక్షణమే దేవి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సాయి, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ చాంద్‌ఖాన్‌పల్లి నుంచి బయలుదేరిన దిండియాత్ర

నారాయణఖేడ్: మహారాష్ట్రలోని ఏకాంబతోపాటు పండరీపూర్‌లోని రుక్మిణీపాండురంగ ఆలయానికి శుక్రవారం ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లి నుంచి దిండియాత్రకు భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దిండి యాత్రికులతో కొద్దిదూరం నడిచి పాదయాత్రను సాగనంపారు.

◆ నేడు ఉచిత వైద్యశిబిరం

మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండల కేంద్రంలో చిన్న పిల్లల ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తారని టీపీసీసీ సభ్యుడు శంకరయ్య స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్‌లు శుక్రవారం తెలిపారు. ప్రముఖ పిల్లల వైద్యురాలు గిరిజశెట్కార్ వైద్యశిబిరంలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

◆ ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

పటాన్‌చెరు: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే అధ్యక్షతన ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంపై ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులను ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకొని ఖర్చు చేయాలని కోరారు.

◆ హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

నారాయణఖేడ్: సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం నారాయణఖేడ్ పట్టణంలోని బసవ మంటపంలో ధర్మ జాగృతి మహాసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు జాగృతి మహాసభ బాధ్యులు సద్గురు మహాదేవ్ స్వామిజీ, హిందూ ధర్మ జాగృతి అధ్యక్షుడు నాగభూషణం స్వామి, అఖిల భారత సాధు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, తెలంగాణ సత్సంగ్ జాగరణ వీహెచ్‌పీ కోకన్వీనర్ రాంరెడ్డి, డాక్టర్ శివకుమార్‌స్వామి, కల్వకుంట్ల శివకుమార్ స్వామి, రాజుమహారాజ్, భూమయ్య స్వామి పాల్గొని ధర్మ రక్షణ కోసం సూచనలు, సలహాలు అందించారు.

◆ దాతల సహకారంతో విద్యార్థులకు స్నాక్స్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): దాతల సహకారంతో నందికంది ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్నామని మండల విద్యాధికారి దండు అంజయ్య తెలిపారు. నందికంది, గొల్లగూడెం సర్పంచులు నవీన్ కుమార్, రాజు అందజేసిన స్నాక్స్‌ను శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కాన్హోపాత్ర, ఉపాధ్యాయులు, సిఆర్పీలు రాజేశ్వర్, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

◆ భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించాలి

జహీరాబాద్ టౌన్: భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించాలని జహీరాబాద్ జోన్‌లోని భాషోపాధ్యాయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల విద్యాధికారి బస్వరాజ్‌కు వారు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా పండితులను ఎస్‌జీటీ స్థాయికి దిగజార్చి అనేక సంవత్సరాలుగా ఉన్నత పాఠశాలలో పనిచేయిస్తున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.

◆ 21 మందికి కోవిడ్ పరీక్షలు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 21 మందికి కోవిడ్ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు.

◆ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్(జహీరాబాద్): కల్బెమల్‌లో నవాజోద్దీన్ దర్గాను ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు తన్వీర్ తదితరులు సందర్శించారు. వారిని సర్పంచ్ మైపాల్ సన్మానించారు. అనంతరం వారు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: క్రీడలను ప్రోత్సహించడంతో పాటు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రగూడెంలో బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీఎమ్మార్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: ఆహ్లాదంతో పాటు ఫిట్నెస్ అందించేందుకు ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్, ఆల్విన్ కాలనీలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌లను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే అన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): క్రీడలతో మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం చేకూరుతుందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ అన్నారు. మాచిరెడ్డిపల్లిలో మండల కమిటీ అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి అశోక్, సీఐటీయూ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, దాసు, మహేశ్, శ్రీనివాస్, విజయ్, చరణ్, ఆనంద్, సురేష్, పవన్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న దామోదర రాజనర్సింహ

మునిపల్లి(అందోల్): మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ చిన్నచల్మెడ గ్రామంలో శుక్రవారం దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ కాన్వాయ్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బుదేరా, చిన్నచల్మెడ దుర్గమ్మ అమ్మవారి జాతర వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిటైర్ మిలటరీ అసోషియేషన్ నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బుదేరా రాజేశ్వర్, రాంరెడ్డి, పెద్దగోపులారం ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీటీసీలు బుదేర మనోహర్, అంతారం నర్సింహగౌడ్, రహీం, రుద్రకృష్ణ, పెద్దలోడి బస్వరాజ్ పటేల్, మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, పెద్దచల్మెడ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ పద్మదుర్గయ్య, మునిపల్లి మాజీ ఎంపీటీసీ మంతూర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



కేలండర్‌ఆవిష్కరిస్తున్న దామోదర రాజనర్సింహ

షాదీఖానాకు నిధులు మంజూరు

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ఖేడ్‌లో షాదీఖానా విస్తరణకు రూ.50లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పట్టణ మైనార్టీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 25ఏళ్ళ క్రితం కేసీఆర్ రూ.50లక్షలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2016లో ఇచ్చిన హామీ మేరకు రూ.50లక్షలు మంజూరు చేయించి కొత్తభవనాన్ని నిర్మింపజేశామన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో కేవీపీఎస్ ఓటీవీ ఛానెల్‌కు సంబంధించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొటారి నర్సింహులు, సీఐటీయూ నాయకులు చిరంజీవి, సంతోష్‌కుమార్, కాన్షీరాం, రాజ్‌కుమార్, దేవదాస్, శంకర్ పాల్గొన్నారు.



మైనార్టీ పెద్దలకు ఉత్తర్వులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నర్సరీ పరిశీలన

న్యాల్‌కల్(జహీరా బాద్): మెటల్‌కుంటలోని నర్సరీని శుక్రవారం డీఎల్‌పీఓ రాఘరావావు, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డిలు పరిశీలించారు. ఎన్ని మొక్కలు పెంచుతున్నారు? ఏయే మొక్కలు పెంచుతున్నారు? ఎప్పటికి సిద్ధం అవుతాయనే విషయాలను వారు సర్పంచ్ పీటర్‌రాజును అడిగి తెలుసుకున్నారు.

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు

జోగిపేట(అందోల్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3016 భృతి ఇస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివచందర్, పట్టణ అధ్యక్షుడు సాయి, సుమన్, మహేందర్, నాగరాజు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను భయాందోళనకు గురి చేయడం తగదు

ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబబేర్ అలీ

కొండాపూర్(సంగారెడ్డి): బదిలీలు, పదోన్నతులు అంటూ ఉపాధ్యాయలను భయాందోళనకు గురి చేయడం తగదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని సంఘం భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొన్ని ఏళ్లుగా బదిలీలు, పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల అవసరాలను అదును చేసుకొని షెడ్యూల్ విడుదల చేస్తున్నారంటూ, విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాలను తప్పకుండా పాటించే అధికారులైతే ఖచ్చితమైన షెడ్యూల్ ప్రకటించాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆమోదయోగ్యమైన బదిలీలు, పదోన్నతులు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు హఫీజ్, రహమాన్, అదనపు ప్రధాన కార్యదర్శి సుమన్ లత, భారతి, ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి



విద్యా వలంటీర్లతో మాట్లాడుతున్న దృశ్యం

సంగారెడ్డి టౌన్ : ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిదాలని మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో విద్యావాలంటీర్ల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. చెల్డ్ లైన్ కోఆర్డినేటర్ మహాజీబ్, మెడ్వాన్ కో ఆర్డినేటర్ స్వప్న, హాఫిజ్,ప్రశాంతి పాల్గొన్నారు.

'పది'లో ఉత్తీర్ణతే లక్ష్యం

కోర్స్ డైరక్టర్, ఎంఈఓ పీపీ రాథోడ్



మాట్లాడుతున్న పీపీ రాథోడ్

పటాన్‌చెరు టౌన్: పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోర్స్ డైరక్టర్, ఎంఈఓ పీపీ రాథోడ్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణలో ఆయన మాట్లాడారు. పటాన్‌చెరులో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.